తెలుగు దిన పత్రిక

# తొలి ప్రభ

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మోదీ, అదానీ కలిసి
# దేశ పరువు తీశారు

- అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదన్న రేవంత్ రెడ్డి
- అదానీపై విచారణ జరిపించాలని డిమాండ్
- భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ



తొలిప్రభ / హైదరాబాద్ : ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని... మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు. అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.

## అంబేద్కర్‌ను సంపూర్ణంగా
# గౌరవిస్తోంది మేమే..
### ప్రతిపక్షాల విమర్శలపై మోదీ కౌంటర్




ఢిల్లీ / తొలిప్రభ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేద్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేద్కరే కారణం.

# స్ఫూర్తి

## తెరచాపలై మబ్బుతెరలకు లంగరెయాలని

తెరచాపలై మబ్బుతెరలకు లంగరెయాలని

ఎగిరెగిరి అలసిన మది ఏటి గట్టు జమ్మిచెట్టు
కొమ్మరెమ్మల సందుల్లో పాలపిట్టలా ఒదిగిపోవాలని...
మలయవీచికలు కదులుతున్నంత సునాయాసంగా
తెరచాపలై మబ్బుతెరలకు లంగరెయాలని
బవబంధాల పంజరాల సమస్యల సంకెళ్లు విదిలించుకొని
నీవు నేను ఏకాంతంలో అలా సేదతీరాలని...

ఎప్పుడూ కదలకమెదలక శిలలా ఉంటే ఏం లాభం కటిన శిలల్ని
కదలించే కడలి కెరటం హేతువు మదిలోయ పెను ఉప్పెనల
దాతువు...పారేటి వాగులు దూదిపింజలై వంగిన మబ్బులు మత్తడి
దూకిన అలుగులు ఎదురీదిన పర్క చేపలు

చేతగాలంతో బాల్యము ఉరుకుల మతిని పరవశింపచేసే
దుందుబి ఎన్ని గాదలకు కానచో సెలయేటి దుందుబి...
మేడి పట్టిన చేత దమ్ము గుంజుతూ తాత చెప్పిన ముచ్చటలు
ఎద్దుకొమ్ములో పొడుచుకొచ్చిన తొలి సంజె పొద్దులా
విచ్చుకోవాలని పొడలుపొడలుగా నేలపై వాలాలని...

నీలం నింగి నేల వంగి కడలి కంటిచెమ్మ అసిలేటి వాగు అలల
కలలకథల ఊటలు అలైబలై కోసం చాపినచేతులు ఆకాశం
చూస్తు స్వేచ్ఛలోకి పాదరసం ఆరాటం పాలీలో సిరలా మరపురాని
యాదులు ఒడిసిపట్టాలని ఒదిగిపోవాలని

ఆసరా లేని ముసలితల్లి ఏవో బందాలు అడుపడుత్తున్నయ్
అప్పుడే తెగిన బొడ్డుపేగు తల్లి పొత్తిళ్ళలో ఆడాల్సిన పసి గుడ్డు
చెత్తకుప్పల్లోకి అనాదలా విసిరేయబడింది వీదికుక్క వొకటి
కావలికాసి జంతుప్రేమ విశ్వాసం చాటుకుంది మనిషి దానవత్వం
సిగ్గుతో తలదించుకుంది సన్నివేశాన్ని ఒడిసిపట్టి తపనతో కాలం
కాన్వాసుపై చిత్రించాలని ...

ఇక్కడే జనజాతరలో అతిరదుల సబలు మునిగినయ్
తనువును తన్మయత్వంలో పులకింపచేస్తున్నయ్
ఇక్కడే కొందరు గొంతులు సవరించుకొని కావ్య గానం తో
తెలుగందచందాల దీపకాంతుల కందాల మకరందాల
సుగందాలు వెదజల్లుతు ఈ నేలసిగలో పరవశం తో నేను రేనువై
చిన్ని ఆశతో వికసించాలని

**- భూతం ముత్యాలు**

## ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగే వరకు
# పోరాటం చేస్తాం




తొలి ప్రభ / హైదరాబాద్ : ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి బయల్దేరారు. ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. కాగా, ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల జాబితాను ఇచ్చామని పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు.

మిగతా »»4లో

## 'అంబేడ్కర్‌ను అవమానిస్తే
# దేశం సహించదు'
### - అమిత్ షాపై మండిపడ్డ విపక్షాలు


4లో

ఢిల్లీ / తొలిప్రభ : డా.బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పార్లమెంటు ఆవరణలో విపక్ష పార్టీలు నిరసన చేపట్టాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ఇండియా కూటమి ఎంపీలు ఇందులో పాల్గొని భాజపాపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## బంగాళాఖాతంలో ధరణి..
# తెలంగాణాలో ఇకపై భూ భారతి
### మంత్రి పొంగులేటి కీలకప్రకటన!



తొలిప్రభ/ హైదరాబాద్ : తెలంగాణా అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. భేషజాలకు పోయి ధరణిని రద్దు చేయటం లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికే ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేడు నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాల సమయం కొనసాగింది. **తెలంగాణ భూ భారతి బిల్లు 2024ను సభలో ప్రవేశపెట్టిన మంత్రి** ఆ తర్వాత ప్రభుత్వం సభలో రెండు కీలక బిల్లులు... తెలంగాణ జీతాలు, ఫించన్ చెల్లింపు అనర్హతల తొలగింపు బిల్లు 2024ను శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టగా..., తెలంగాణ భూ భారతి బిల్లు 2024ను రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రవేశ పెట్టారు.

మిగతా »»4లో

# నేడు ఏపీ కేబినెట్ భేటీ..
## వాటిపైనే ఫోకస్..



అమరావతి / తొలిప్రభ: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం మరోసారి సమావేశం కానుంది.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం రోజు ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది..సచివాలయంలో జరగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు..

»»4లో

# విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి



## 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

»»4లో

# శ్రీతేజ్‌ను చూసేందుకు

4లో

## అల్లు అర్జున్ ఎందుకు రాలేదంటే...



## ప్రమాదాల నిర్మూలనకై స్పీడు బ్రేకర్ల వద్ద సూచిక గుర్తులు ఏర్పాటు చేయాలి : కాసాల



**చండూర్ డిసెంబర్ 18 (తొలి ప్రభ) :** రోడ్డు ప్రమాదాల నిర్మూలనకై నల్లగొండ జిల్లాలో రహదారులపై అడ్డంగా ఏర్పాటు చేసిన ప్రతి స్పీడ్ బ్రేకర్ వద్దన సూచిక గుర్తులు ఏర్పాటు చేయాలని సామాజిక ఉద్యమ నాయకుడు, సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం ఈ మేరకు రహదారులు, భవనముల శాఖ నల్గొండ జిల్లా డిప్యూటీ ఎస్ ఈ రవీందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో అనేకచోట్ల రహదారులపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ఎత్తైన ఆనకట్టలను తలపిస్తున్నాయ ని కనగల్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో ప్రధాన రహదారిపై ఎత్తయిన ప్రమాదకర స్పీడ్ బ్రేకర్ నీ ఉదహరిస్తూ వారు లేఖలో పేర్కొన్నారు. అనంతరం ఆయన శాసనసభ ప్రతినిధితో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లు తగ్గించే వరకు ప్రతి స్పీడ్ బ్రేకర్ వద్దన సూచిక గుర్తులు ఏర్పాటు చేసే వరకు తాను పోరాడుతానన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మద్ది జంగయ్య అనారోగ్యంతో మృతి

### ఆయన సేవలు మర్చిపోలేనివి

### బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు అంకని ఈశ్వర్




**యాచారం తొలి ప్రభ ( డిసెంబర్ 18):** మండల పరిధిలో చింతుల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మద్ది జంగయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం మృతి చెందాడు.ఆయన మృతదేహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకని ఈశ్వర్, అంకని రమేష్,అంకణి సంజీవ,కళ్యాణ్ కుమార్,శ్రీమన్నారాయణ,మద్ది రాజయ్య, శ్రీకాంత్, గోపిక భాస్కర్ పూలమాలలు వేసి,నివాళులు అర్పిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనకు భార్య అండాలు, కుమారులు వినయ్,లడ్డు,చామంతి కూతురు ఉన్నారు.ఆయన చనిపోవడంతో కుటుంబంతో పాటు గ్రామంలో శోకసంద్రంలో మునిగిపోయారు. పార్టీలో క్రియాశీలకమైన పాత్ర పోషించారు. ఆయన చిన్నతనములో మృతి చెందాడంతో ఆయన కుటుంబం రోడ్డున పడ్డది. ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## రాజ్ భవన్ కు బయలు దేరిన నాయకులు.



**తుర్కయంజాల్, తొలి ప్రభ :** దేశ సంపదను,ఆర్థిక సమస్యలను మోసగిస్తున్న ఆదానిపై చట్ట పరమైన విచారణ చేపట్టాలని, మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోదీ వైఖరిని నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ చేపట్టిన చలో రాజ్‌భవన్‌కు తుర్కయంజాల్ పురపాలక సంఘం నుంచి నేతలు తరలి వెళ్లారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేతరి దర్శన్ పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి దేవాలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు.



**తుర్కయంజాల్,తొలి ప్రభ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరు గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో వచ్చేనెల 13వరకు జరగనున్న ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు ఉదయం 5 నుంచి 6 గంటల వరకు శ్రీరంగనాథస్వామి ఆరాధన అనంతరం 6 గంటల నుంచి 7గంటల వరకు శ్రీ గోదాదేవి వీరచిత తిరుప్పావై ప్రబంధ పారాయణము,ఆ తర్వాత 8.3.0వరకు ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు తిరుమల తిరుపతి దేవస్థానాల తిరుపతి సౌజన్యంతో శ్రీమాన్ చిలక మర్రి కృష్ణమాచార్యులతో తిరుప్పావై ప్రవచనము జరుగుతుంది. తదనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుంది. ఈ నెలరోజులలో ప్రతి శుక్రవారం ఉదయం, ప్రతి శనివారం సాయంత్రం శ్రీగోదా రంగనాథుల శోభాయాత్ర దేవాలయములో ప్రదక్షిణ పూర్వకంగా జరుగుంతుందని శ్రీరంగనాయకస్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి ప్రేమ్ కుమార్ తెలియజేశారు.

## కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దేరంగుల కొండల్ బిజెపిలో చేరిక





**యాచారం తొలి ప్రభ ( డిసెంబర్ 18):** మండల పరిధిలో నల్లవెల్లి లో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దేరంగుల కొండల్ మాజీ సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో బిజెపి లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ సర్పంచ్ నల్లవెల్లి గ్రామాన్ని అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరడం జరిగిందని కొండల్ అన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందంటే ఆది మాజీ సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో ఘనంగా అభివృద్ధి చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వినోద్ కుమార్, ఓం యూత్ అధ్యక్షుడు సిరమోని శేఖర్, మాజీ వార్డు సభ్యులు యాదయ్య, లక్ష్మీ జంగయ్య, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, శ్రీధర్ రెడ్డి, యాదగిరి, స్వామి, రమేష్, గణేష్ ,రోశయ్య, రాజు, జంగయ్య, ధోని రామ్, రమేష్, భాస్కర్, రామకృష్ణ ,స్వామి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల మహాసభ జయప్రదం చేయండి

### ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య

### 20న డి ఎస్ ఆర్ గార్డెన్ లో సిపిఎం మండల మహాసభ



**యాచారం తొలి ప్రభ ( డిసెంబర్ 18) :** యాచారం మండల కేంద్రంలో డిసెంబర్ 20వ తేదీన డిఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరిగే సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయా లని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.పార్టీ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి గాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వాన ఊరూరా భూములు పంచిన ఘనత సిపిఎం కు ఉందని చెప్పారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిష్పక్ష పాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజమైన పేదలను గుర్తించి అధికారులు ఇల్లు వచ్చే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు.

## చీదేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గునుకుల తిరుమలేష్

### - ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రం అందజేత





**మంచాల, తొలి ప్రభ ప్రతినిధి డిసెంబర్ 18 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం చీదేడు గ్రామశాఖ అధ్యక్షులుగా నియమింపబడ్డ గునుకుల తిరుమలేష్ కు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తన నివాసం లో నియామక పత్రం అందజేశారు. పార్టీ కోసం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా సహాయ పడాలని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదుల్ల పాండు రంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, చిలుక మదుసుదన్ రెడ్డి, ఎమ్మెల్యే తనయుడు అభిషేక్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ , జిల్లా నాయకులు రమాకాంత్ రెడ్డి,చిమల జంగయ్య, మంచాల్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బద్దుల బాలయ్య, మండల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పాతులోతు శ్రీనివాస్ నాయక్,పెరక మూర్తి, బండలేమూర్ ఉపసర్పంచ్ కిషన్ నాయక్, ఐలయ్య యాదవ్,మంథని శివ యాదవ్, యశమోని శేఖర్, సంపత్ రెడ్డి , భరత్ రెడ్డి, పాండల శ్రీనివాస్ గౌడ్, మరియు చీదేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పల్లే పట్టాభి, ఏర్వా శేఖర్ రెడ్డి, జెనిగే యాదయ్య, గిన్నె మహేందర్, గునుకుల కృష్ణయ్య, గునుకుల శ్రీనివాస్, వర్కాల కృష్ణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు ప్రచార్ సమితి జిల్లా కార్యదర్శిగా ఏనుగుల వెంకటేశ్వర్లు



**చింతపల్లి, తొలి ప్రభ ప్రతినిధి డిసెంబర్ 18 :** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఏనుగుల వెంకటేశ్వర్లు సమాచార హక్కు ప్రచార సమితి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యవస్థాపక,అధ్యక్షులు కాట్రావత్ రాజు చేతుల మీదుగా బుధవారం నాడు మండల కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి నియామకానికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్రావత్ రాజు, సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్, ప్రశాంత్ గంట జగదీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు, చీరలను అందించిన ఎస్సై







**చండూర్ డిసెంబర్ 18 (తొలి ప్రభ) :** ప్రతినెల 1వ తేదీన గాంధీజీ ఫౌండేషన్ 22 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తూ వస్తుంది. ఆ కార్యక్రమంలో భాగంగా నవంబర్ ఒకటవ తేదీన ముఖ్య అతిథిగా పాల్గొన్న చండూర్ ఎస్సై వెంకన్న గౌడ్ నిరుపేదలను, వారి స్థితిగతులను చూసి చెలించిపోయాడు. గత 15 రోజులుగా విపరీతమైన చలి ఉన్నది గమనించి నిరుపేదలకు ఇవ్వమని దుప్పట్లను, చీరలను గాంధీజీ ఫౌండేషన్‌కు పంపించారు. బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వారికి దుప్పట్లను, చీరలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయార్థ హృదయంతో ఎస్సై వెంకన్న గౌడ్ పేదలకు దుప్పట్లు, చీరలు పంపడం ఆయన సేవా గుణానికి నిదర్శనమని అన్నారు. దుప్పట్లు, చీరలను అందుకున్న నిరుపేదలు ఎస్సై కుటుంబం కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకున్నారు.

## చింతపల్లి ఎంపీడీవో కు సోకాజ్ నోటీసు

### జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చింతపల్లి,తొలి ప్రభ ప్రతినిధి డిసెంబర్18 :** ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించడం, కిందిస్థాయి సిబ్బందికి యాప్ వివరాల నమోదుపై అవగాహన కల్పించనందుకు గాను నల్గొండ జిల్లా, చింతపల్లి ఎంపీడీవో సుజాతకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చింతపల్లి మండలం, ఘాసిరాం తండా, నసర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని ఘాసిరాం తండాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు ఇండ్ల కు వెళ్లి సర్వే బృందం యాప్ లో నమోదు చేసిన వివరాలను సెల్ ఫోన్ ద్వారా పరిశీలించారు. రమావత్ .శంకర్, కోర్ర .సరిత తదితర దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి అక్కడ వివరాల నమోదు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ దరఖాస్తుదారుల ఇంటితో సహా తీసుకున్న ఫోటో, అలాగే ఇంటి ధృవపత్రాల అప్లోడింగ్ వివరాలను అడగగా, ఫోటో అప్లోడ్ చేయకపోవడం, ధ్రువపత్రాలు లేక తాత్కాలిక అప్లోడ్ చేయడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సిబ్బందికి యాప్ పరిశీలనపై ముందే అవగాహన ఎందుకు కల్పించలేదని, సర్వే పై గ్రామంలో ముందే ప్రజలకు చెప్పకపోవడం పై ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటిస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సర్వే బృందాలు వచ్చినప్పుడు గ్రామాలలో తప్పనిసరిగా దరఖాస్తు దారు ఇంటి వద్ద ఉండాలని, ఇంటి ముందు నిలబడి ఫోటోతో సహా యాప్ లో అప్లోడ్ చేసేలా ఫోటో దిగాలని, అంతేకాక ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఆధార్ తదితర దృవపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పునరుద్ఘాటించారు. సర్వే బృందాలకు ఏ రోజు సర్వే నిర్వహించే ఇండ్ల దరఖాస్తుల వివరాల డాటాను మాత్రమే అప్లోడ్ చేయాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. మాస్టర్ డేటాను సర్వే బృందాలకు ఇవ్వడం వల్ల వారు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని, అందువల్ల సంబంధిత గ్రామానికి సంబంధించి ,ఆ రోజు సర్వే నిర్వహించే ఇళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే ఆరోజు అప్లోడ్ చేయాలన్నారు. గతంలో ఏదైనా కారణం చేత ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకో లేకపోయిన వారు ఇప్పుడు ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం నసర్లపల్లి గ్రామంలో సైతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ను పరిశీలించారు. దరఖాస్తు దారు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లా? ఆర్ సి సి న లేక పెంకుటిళ్ల అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందం వచ్చినపుడు లక్ష్మమ్మ అందుబాటులో లేకపోవడంతో ఆమెను పిలిపించి ఫోటో దింపాలని సర్వే బృందానికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు.అలాగే అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన సందేహాలను ఈ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్డిఓ .రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి. రాజ్ కుమార్, సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నాయి.

తొలి ప్రభ

గురువారం 19 డిసెంబర్ - 2024

## ఏపీలో జికా వైరస్ కలకలం బిగ్ అలర్ట్..!!






ఏపీలో జికా వైస్ కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ లక్షణాలు కనిపించాయి.దీంతో, స్థానికులు ఆందోళ నకు గురయ్యారు. వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. బాలుడి రక్త నమూనాలను పూణే ల్యాబ్ కు పంపారు. బాలుడికి చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. స్పందించిన ప్రభుత్వం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. బాలుడు గ్రామంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కరోనా తరువాత అందరినీ భయపెట్టిన జికా వైరస్ మరోసారి కనిపించింది. జికా వైరస్ లక్షణాలతో ఆరేళ్ల బాలుడుని గుర్తించారు. వెంటనే స్థానిక యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకుంది. బాలుడి రక్త పరీక్షలు సేకరించింది. ఆ గ్రామంలో ఇంకా ఎవరైనా అనారోగ్యానికి గురయ్యారా అని ఆరా తీస్తోంది. ఎవరూ ఎటువంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని చెబుతోంది. ఇదే సమయంలో జిల్లా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. బాలుడికి జికా వైరస్ సోకిందని నిర్ధరణ కాలేదని చెప్పారు. బాలుడికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు చెన్నైకు తరలించామని వెల్లడించారు.వ్యాధి సోకిన బాలుడికి మెరుగైన చికిత్స అందిస్తామని మంత్రి ఆనం ప్రకటించారు. అదే విధంగా బాలుడి కి జికా వైరస్ సోకిందనే అనుమానంతో గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి మెరుగ్గానే ఉందని..ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గ్రామంలో మొత్తం 150 గృహాలు ఉండగా ప్రతి కుటుంబానికీ వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జ్వరాలు సోకిన వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎవరూ పుకార్ లను నమ్మవద్దని సూచించిన మంత్రి ఆనం..అదే సమయంలో ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని గ్రామస్థులను కోరారు.

## జమిలికి కేంద్రం డెడ్ లైన్ - ఎన్నికలపై బిగ్ స్కెచ్..!!

**తొలిప్రభ / హైదరాబాద్ :** కేంద్రం అనుకున్న విధంగానే ముందుకు వెళ్తోంది. జమిలి పైన వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి బిల్లును అభ్యంతరాల నడుమ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టింది.ప్రతిపక్షాలు జేపీసీ కోసం డిమాండ్ చేస్తున్న వేళ.. ప్రభుత్వమే జేపీసీ ప్రకటన చేసింది. ఇప్పుడు 31 మందితో ఉభయ సభల సభ్యులతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు కానుంది. నివేదిక కోసం డెడ్ లైన్ ఖరారు చేసిన కేంద్రం .. ఎన్నికల నిర్వహణ పైన నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తోంది.31 మందితో కమిటీ జమిలి ఎన్నికల బిల్లు కోసం కేంద్రం 90 రోజుల గడువు నిర్ణయించింది. సంయుక్త పార్లమెంటరీ కమిటీకి బిల్లును సిఫార్సు చేస్తూనే.. సమయం నిర్దేశించింది. ఇందు కోసం ఉభయ సభల్లోని సభ్యు లకు అవకాశం ఇవ్వనుంది. పార్టీల నుంచి వచ్చిన పేర్లను కమిటీలో నియామకం చేయనున్నారు. స్పీకర్ అధికారికంగా నోటిఫికేషన్ జారీ అయిన నాటి నుంచి 90 రోజుల్లో కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ తో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం.పార్టీల ప్రతినిధులుగా బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. టీఎంసీ నుంచి ఇద్దరి పేర్లను సిఫార్సు చేసారు. కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లు దాదాపు ఖరారయ్యాయి. శివసేన నుంచి మహారాష్ట్ర మాజీ సీఎం షిండే




కుమారుడు శ్రీకాంత్ షిండే, జేడీయూ నుంచి సంజయ్ ఝా తో పాటుగా డీఎంకే నుంచి సెల్వ గణపతి, పీ వీల్స్ పేర్లు జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 31 మంది ఉండే ఈ కమిటీ లో లోక్ సభ నుంచి 21, రాజ్యసభ నుంచి పది మంది ఉండనున్నారు.90 రోజుల సమయం జేపీసీకి సంబంధించి సభలో నిర్ణయం జరగటంతో ఈ కమిటీ ఏర్పాటు పైన స్పీకర్ ప్రకటన చేయనున్నారు. జమిలి బిల్లు పరిగణలోకి తీసుకునే అంశం పైన ఓటింగ్ జరిగింది. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో కొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేసారు. కాగా, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటింగ్ చేసారు. ఇక, ఇప్పుడు జేపీసీ తమ నివేదిక ఇచ్చిన తరువాత సభలో చర్చించి.. బిల్లుల ఆమోదం కోసం కేంద్రం ప్రయత్నించనుంది. ఇక, ఎన్నికల నిర్వహణ పైన సభలోనే ప్రభుత్వం క్లారిటీ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

## మధ్యాహ్న భోజనం లో మార్పులు

### జిల్లాల వారీగా, ఇక ఇలా..!!




**తొలిప్రభ / హైదరాబాద్ :** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా వ్యవస్థలో మార్పుల దిశగా కసరత్తు చేస్తోంది. జగన్ హయాంలో విద్యార్థులకు అమలు చేసిన మధ్యాహ్న భోజన పథకం మెనూ పైన పెద్ద ఎత్తున ప్రచారం సాగింది.ఇప్పుడు జగన్ ను పూర్తిగా మరిపిస్తూ.. గతం కంటే మెరుగ్గా మెనూ అమలు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం ఖరారు చేసిన కొత్త మెనూ తో జోన్ల వారీగా అమలు కు ప్రభుత్వం సిద్దమైంది. ఏ రోజు ఏ మెనూ అమలు చేయాలో డిసైడ్ అయింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యార్థులకు అందించే మెనూ లో మార్పులు చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గా పేరు మార్చింది. ఇప్పుడు మెనూ అమలు విషయంలోనూ జిల్లాల వారీగా ఖరారు చేసింది. సంక్రాంతి సెలవుల తరువాత కొత్త మెనూ బడుల్లో అమలు కానుంది. ఇక ప్రతీ మంగళవారం మాత్రం రెండు మెనూలు అమలు కానున్నాయి.మెనూ అమలు విషయంలో 13 జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-1లో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉండగా జోన్-2లో తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. జోన్-3లో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం ఉన్నాయి. జోన్-4లో చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలు ఉన్నాయి. జూనియర్ కాలేజీల్లో మరో విధంగా మెనూ అమలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ప్రతీ సోమవారం జోన్ 1 పరిధిలో ఇక నుంచి అన్నం, ఆకుకూరతో పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ ఇస్తారు. జోన్ 2లో అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వనున్నారు. మంగళవారం జోన్ -1 లోఅన్నం, గుడ్డు కూర, పప్పు, రసం, రాగిజావ ఇస్తారు. జోన్-2లో పులిహోర, చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ ఇవ్వనున్నారు.ప్రతీ బుధవారం జోన్ 1 లో వెజ్‌పలావ్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ ఇవ్వను న్నారు. జోన్ 2 లోఅన్నం, కూరగాయల కూర, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. అదే విధంగా గురువారం జోన్ -1లో అన్నం, సాంబారు, గుడ్డుకూర, రాగిజావ ఇస్తారు. జోన్ లో వెజ్ రైస్/పులావ్, బంగాళ దుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ మెనూగా నిర్ణయించారు. ప్రతీ శుక్రవారం పులిహోర, చట్నీ (గోంగూర, కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ ఉంటుంది. జోన్ 2 లో అన్నం, ఆకుకూరలతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇవ్వనున్నారు. ఇక, శనివారం తెల్ల అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్ ఉంటుంది. జోన్2 లో అన్నం, కూరగాయల కూర,స్వీట్ పొంగల్, రాగి జావ ఇవ్వనున్నారు.

## ఆ దెబ్బకు సామాన్యుల నుండి

## సెలబ్రిటీల దాకా వణికిపోయారు!




**తొలిప్రభ / హైదరాబాద్ :** 2024 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్లో హైడ్రా సామాన్యుల నుంచి సెలబ్రిటీల దాకా ప్రతి ఒక్కరికి వెన్నులో వణుకు పుట్టించింది.తెలంగాణలోని హైదరాబాద్లో చెరువుల అక్రమ నిర్మాణాలపైన కూల్చివేతల దిశగా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకొని హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చింది. హైదరాబాదులో చిన్నపాటి వర్షానికి కాలనీలు, రహదారులు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో ఆ పరిస్థితులను మార్చాలని నిర్ణయించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రాకు అధికారాలిచ్చారు.

**100 రోజుల వ్యవధిలో 300 నిర్మాణాల కూల్చివేతలు**

ఎఫ్టీఎల్ పరిధిలోను , బఫర్ జోన్ పరిధిలో ఉన్న అనేక అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేయడంతో నేటికీ హైడ్రా పైన హైదరాబాద్ వాసులలో ఆందోళన కనిపిస్తుంది. నోటీసులు ఇవ్వకుండానే అక్రమ నిర్మాణాలు అంటూ అనేక భవనాలను హైడ్రా కూల్చి వేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆధ్వర్యంలో దాదాపు 100 రోజుల వ్యవధిలో 30 ప్రాంతాలలో 300 నిర్మాణాలను కూల్చివేయడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు రేపింది.

**నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో చర్చ**

పగలు రాత్రి తేడా లేకుండా, ముఖ్యంగా ఆదివారాలలో కూడా హైడ్రా కూల్చివేతలకు పాల్పడింది. ముఖ్యంగా ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా పేరు మార్మోగింది. హైదరాబాద్లోని హైడ్రా తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కూడా ఆక్రమణలను తొలగించాలని చెరువులు, కుంటలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపించింది.

**హైడ్రా కూల్చివేతలతో సామాన్యులు లబోదిబో**

అమీన్ పూర్, మాదాపూర్, కూకట్ పల్లి ఇలా అనేక చోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా చర్యలతో సామాన్యులు కూడా కొంత ఇబ్బంది పడ్డారు. నోటీసులు ఇవ్వకుండా, ఇంట్లోని సామాను కనీసం తీసుకోనివ్వకుండా హైడ్రా కూల్చివేతలకు పాల్పడడంతో ఎంతోమంది బాధితులు లబోదిబోమన్నారు. కన్నీటి పర్యంతమయ్యారు. మరికొందరు హైడ్రా కూల్చివేతలతో హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు హైడ్రాకు పలు ప్రశ్నలకు సంధించి చట్టబద్ధత పైన నిలదీసింది.

**ప్రభుత్వ ఆస్తుల రక్షణ పూర్తి బాధ్యత ఇస్తూ ఆర్డినెన్స్**

దీంతో హైడ్రాకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. దానిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పంపి ఆయన ఆమోదాన్ని పొందింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రా కు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలను కూల్చివేసే పవర్ ను హైడ్రాకు ఇచ్చింది.

**జిహెచ్ఎంసి చట్టంలో కూడా పలు మార్పులు**

ఈ మేరకు జీవో నెంబర్ 199 ను విడుదల చేసిన ప్రభుత్వం జిహెచ్ఎంసి చట్టంలో కూడా పలు మార్పులు చేసింది. హైడ్రా కూల్చివేతలకు మాత్రమే కాకుండా చెరువులు కుంటల పునరుద్ధరణకు కూడా రంగంలోకి దిగింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులు కుంటలను పునరుద్ధరణ చేస్తూ హైడ్రా వ్యవస్థ 2024 సంవత్సరంలో ఒక బలమైన వ్యవస్థగా ఎదిగింది.

## తిన్నాక పాన్ వేసుకున్నారా..?

## రూ. 32 వేల ప్లేట్ భోజనం

## అంటే అరగాలి కదా..? :



**తొలిప్రభ / హైదరాబాద్ :** అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదని నిప్పులు చెరిగారు.కానీ లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ పైసలు ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు. అంతేకాకుండా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. సీఎం, మంత్రుల భోజనాల ఖర్చు నిమిత్తం.. ఒక్కో ప్లేటుకు రూ. 32 వేలు ఖర్చు చేసినట్లు వచ్చిన వార్తా కథనాలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అడ్డగోలు అప్పులు, ఖర్చులను కేటీఆర్ ఎండగట్టారు.ఒక్క ఇటుక పెట్టలేదు, గుప్పెడు మన్ను తియ్యలేదు.. కానీ లక్ష ఇరవై మూడు వేల కోట్ల అప్పు ఎందుకు చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. అప్పు సరే కానీ భోజనాలు బాగా అయ్యాయా? అని వేములవాడ పర్యటన సందర్భంగా రేవంత్ సర్కార్ చేసిన ఖర్చును కూడా కేటీఆర్ ప్రస్తావించారు. అందరూ కడుపునిండా తిన్నారా..? తిన్నాక పాన్ వేసుకున్నారా? రూ. 32,000 ప్లేట్ భోజనం అంటే అరగాలి కదా? అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

## యూట్యూబర్ భానుచందర్ అరెస్ట్..

## రిమాండ్‌కు తరలింపు



**తొలిప్రభ/ హైదరాబాద్ :** మేడ్చల్ జిల్లాఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగురోడ్డుపై మనీ హంట్ ఛాలెంజ్ పేరుతో డబ్బులు వెదజల్లుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న భానుచందర్ అనే యూట్యూబర్‌ను ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేశారు.అతడిని రిమాండ్‌కు తరలించారు. ఘట్ కేసర్ పీఎస్‌లో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. హైదరాబాద్ బాలానగర్‌కు చెందిన రాయలాపురం భానుచందర్ అనే వ్యక్తి ఘట్ కేసర్ వద్ద అవుటర్ రింగురోడ్డుపై తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వీడియో తీస్తూ కరెన్సీని అవుటర్ రింగురోడ్డుపై చెట్లపొదల్లో విసిరివేస్తూ వచ్చి తీసుకోమని మనీ హంట్ ఛాలెంజ్ చేస్తున్నాడని అన్నారని ఏసీపీ వెల్లడించారు. ఓఆర్ఆర్ సిబ్బంది ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 179, నేషనల్ యాక్ట్ %-% 1956 ప్రకారం ప్రకారం భానుచందర్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ సీఐ పి.పరశురాం, ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించాలనలేదు

### సచివాలయం పక్కన అసెంబ్లీ కట్టాలని మాత్రమే అన్నాను

### ఎన్టీఆర్ ఓ లెజండరీ.. ఆయనంటే నాకు అభిమానం

### 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**తొలిప్రభ/ హైదరాబాద్ :** ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించాలని తాను అనలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సచివాలయం పక్కన కొత్త అసెంబ్లీ కడితే బాగుంటుందని మాత్రమే అన్నానని చెప్పారు. తాను అనని మాటలను కొందరు కావాలని ప్రచారం చేస్తున్నారని తప్పుబట్టారు. ఎన్టీఆర్ అంటే తనకు ఎంతో అభిమానమని, ఆయన ఓ లెజండరీ పర్సనాలిటీ అని అన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని కొనియాడారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ సచివాలయం పక్కన కొత్త అసెంబ్లీ కడితే బాగుంటుందని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.అయితే ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించి అక్కడ అసెంబ్లీ కట్టాలంటూ రాజగోపాల్‌రెడ్డి అన్నట్లుగా కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చింది. దీంతో ఆయన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాలతోపాటు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎన్టీఆర్ అభిమానులు నిరసన తెలిపారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీలోనూ అంతర్గతంగా చర్చ జరిగినట్లు తెలిసింది. తెలంగాణలో పెద్దసంఖ్యలో ఎన్టీఆర్‌కు అభిమానులు ఉన్నారని, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డి తన వ్యాఖ్యలపై బుధవారం 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ వివరణ ఇచ్చారు.

## మోడీ ప్రభుత్వం ప్రాంతీయ భాషల ప్రోత్సాహానికి

## కృతనిశ్చయంగా పనిచేస్తోంది.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలిప్రభ/ హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇందులో భాగంగా.. మోడీ ప్రభుత్వం ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తోందని, భారత్ భిన్న సంస్కృతులు, భిన్న భాషల వైవిధ్యంతో గొప్పదని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంత వైవిధ్యత ఉన్న దేశం మరొకటి లేదని, మన దేశంలో 121 భాషలు ఉన్నాయని తెలిపారు. ఇతర దేశాలతో పోలిస్తే, భారతదేశం భాషలలో గొప్ప వైవిధ్యాన్ని కలిగి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మన రాజ్యాంగంలో 14 అధికార భాషలు ఉండేవి. కానీ, మోదీ ప్రభుత్వం వచ్చాక 21 భాషలకు అధికారిక స్థానం దక్కిందని కిషన్ రెడ్డి చెప్పారు.భాషలు మన సంస్కృతి, వారసత్వం, జ్ఞాన సంపదకు నిలయాలు అని కిషన్ రెడ్డి చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం, వాజ్ పేయి నేతృత్వంలో ప్రాంతీయ భాషలకు సరైన ప్రాధాన్యత ఇచ్చిందని, భాష మన సంస్కృతికి ఆత్మ వంటిదని వాజ్ పేయి చెప్పారని ఆయన పేర్కొన్నారు. భారత శాస్త్రీయ భాషల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం 1835లో మెకాలే ద్వారా జరిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. 1956లో భాషా ఆధారిత రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినపుడు, భాష ఒక కీలక అంశంగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు.పాలనాపరమైన సౌలభ్యం కోసం




మూడు భాషల ఫార్ములాను రూపొందించారు. అయితే, ప్రజలు ఈ ఫార్ములా వినియోగంలో సంతృప్తిగా లేని కారణంగా, మార్పులు తీసుకురావాలనే డిమాండ్ పెరిగిందని ఆయన వివరించారు. 2020లో మోడీ NEP-2020 నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు కనీసం రెండు ప్రాంతీయ భాషలను నేర్చుకునేలా ప్రోత్సాహం ఇచ్చారని కిషన్ రెడ్డి చెప్పారు. భాషల ప్రాముఖ్యతను తీసుకుని, మోడీ ప్రభుత్వం దేశంలో ప్రాంతీయ భాషలను మరింత ప్రోత్సహించడానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు.

## రాహుల్‌కు విజనుంది.. త్యాగ గుణమూ ఉంది



**తొలిప్రభ / హైదరాబాద్ :** అదానీ కళ్లలో ఆనందం చూసేందుకు దేశాన్నే ప్రధాని నరేంద్ర మోదీ పణంగా పెడుతున్నారని, ప్రజల సంపదను ఆయనకు దోచి పెడుతున్నారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశ భవిష్యత్తు, ప్రజల మేలు కోసమే 'అదానీ, మోదీకో హఠావో, దేశ్ కో బచావో' నినాదాన్ని రాహుల్ గాంధీ ఎత్తుకున్నారని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు ఉపాధి హామీ వంటి అద్భుత పథకాలను సోనియా, మన్మోహన్‌సింగ్‌ల నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం తెచ్చిందని, పేదల సంక్షేమం కోసమూ పని చేసిందని గుర్తుచేశారు. అయినా మోదీ మాటలను దేశం నమ్మిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలే గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేసుకుంటూ డబ్బులు సంపాదించుకుంటుంటే.. మోదీ మాత్రం పేదల డబ్బును అదానీకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ విజన్ ఉన్న.. త్యాగం చేసే గుణమున్న నాయకుడని.. మోదీకి ఆ రెండూ లేవని.. తాను, అదానీ బాగుండాలన్నదే ఆయన నినాదమని విమర్శించారు. ప్రజలు ఇది గమనించాలని కోరారు.'అదానీపై ఆరోపణలకు ఆధారాలుంటే ఇవ్వాలంటూ కిషన్‌రెడ్డి మాట్లాడుతున్నడు. ఆయన సెంట్రల్ మినిస్టర్‌గిరీ చేస్తున్నడా.. లేక చౌకీదార్ పని చేస్తున్నడా? రాహుల్ దాకా వెళ్లి మాట్లాడుతున్నడు. అదానీ మోసం చేసినట్లుగా అమెరికానే చెబుతుంటే ఆయనకు ఇంకేం సాక్ష్యం కావాలి?' అంటూ జగ్గారెడ్డి నిలదీశారు. కిషన్‌రెడ్డి సొంతంగా ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదని, ఎవరో స్క్రిప్టు రాసిస్తే చదువుతాడన్నారు.ఆయన స్క్రిప్టురెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. ఆయన పార్టీ ఇచ్చిన స్క్రిప్టు కన్నా ఎక్కువ మాట్లాడితే ఉద్యోగం ఊడుతదన్న భయం ఆయనకు ఉందన్నారు.

# లగచర్ల కేసులో నిందితులకు బెయిల్ మంజూరు



తొలిప్రభ హైదరాబాద్ : లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితులందరికీ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌ను మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా నిందితులు అందరికీ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.పట్నం నరేందర్ రెడ్డి రెండు 50 వేల ష్యూరిటీలు, మిగతా వారు 20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణ హాజరుకావాలని పట్నం నరేందర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా 24 మంది రైతులకు బెయిల్ మంజూరైంది.వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ స్థాపనపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఇతర రెవెన్యూ అధికారులపై స్థానికుల దాడి జరిగింది. ఈ దాడిలో అధికారులు ప్రయాణిస్తున్న వాహనాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి జరగడంతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని ఆరోపించింది. స్థానికులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్‌తో కలిసి ఈ దాడి ప్లాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# గురుకులాల్లో కలుషిత ఆహార ఘటనలపై స్పందించిన మంత్రి సీతక్క



తొలిప్రభ హైదరాబాద్:తెలంగాణ శాసన మండలిలో గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహార సమస్యలపై జరిగిన చర్చలో మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని, హాస్టల్ సిబ్బందితో పాటు సరఫరాదారులపై కూడా నిఘాను పెంచుతామని ఆమె తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో 70 సంఘటనలు నమోదయ్యాయని, అందులో 5024 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ పరిస్థితి విషమించినప్పుడే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని నిమ్స్‌లో శైలజను మంత్రులు, సీఎంవో సిబ్బంది నిరంతరం పర్యవేక్షించారని మంత్రి వివరించారు. గత పాలనలో విద్యార్థులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని, నిరుద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబాలను కూడా పరామర్శించలేదని సీతక్క ఆరోపించారు. గడిచిన ఏడు సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలను పెంచినట్టు, 16 ఏళ్ల తర్వాత కాస్మొటిక్ చార్జీలను పెంచి గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. టీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. మాకు ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడటమే తెలుసు, టీఆర్ఎస్ వాళ్ల లాగా యాక్టింగ్ రాదని ఆమె వ్యాఖ్యానించారు. టిఆర్ఎస్ నుంచి హుందాతనం నేర్చుకోవాల్సిన అవసరం లేదని, వారు మాట్లాడితే అహంకారమే కనిపిస్తోందని ఆమె విమర్శించారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఒక అధికారి పదవికి రాజీనామా చేశాక టీఆర్ఎస్ పాలనపై అనేక ట్వీట్లు చేశారని, అవి బయటకు తీసుకురావాలని నిర్ణయించినట్టు సీతక్క తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేయదని, అన్ని చర్యలను తీసుకోవడంలో ముందు ఉంటుందని సీతక్క స్పష్టం చేశారు.

# బంగాళాఖాతంలో ధరణి.. తెలంగాణాలో ఇకపై భూ భారతి.. మంత్రి పొంగులేటి కీలకప్రకటన!

**ధరణితో సమస్యలు, కోర్టుల్లో భూ వివాదాలు**

ఈ సందర్భంగామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ భూ భారతి బిల్లుపై సభలో వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణితో ఎన్నో సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అధికారుల దగ్గర పరిష్కారం కావలసినవి కూడా కోర్టులకు చేరాయనీ చెప్పారు. ధరణి కారణంగా భూములు ఉన్న రైతులు, లక్షలాది మంది ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. భూ యజమానికి తెలియకుండానే భూమి చేయి దాటిపోయిన పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు.

**కొత్తగా భూభారతి చట్టాన్ని తెస్తున్నాం**

అందుకే సమస్యలు అన్నిటినీ దృష్టిలో పెట్టుకొని లోపభూయిష్టమైన ఆర్వోఆర్ చట్టం-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు.కొత్తగా భూభారతి చట్టాన్ని తెస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు . పలు రాష్ట్రాల్లోఆర్వోఆర్ చట్టాలను పరిశీలించి ఈ చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ధరణి కారణంగా నాలుగు నెలలు వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయనీ, 2 నెలలు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయనీ అప్పటి పరిస్థితులను మంత్రి సభలో పేర్కొన్నారు.

**అన్న మాట మేరకే ధరణి బంగాళాఖాతంలో**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన చట్టాన్ని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పుకున్నారు అని...తమపై విమర్శలు గుప్పించారు అని గుర్తు చేశారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పామని, ఆ మాట ప్రకారమే ధరణిని బంగాళా ఖాతంలో కలిపి... తెలంగాణా భూ భారతిని తీసుకొచ్చాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

**ఆ భూములు వెనక్కు.. మళ్ళీ పేదలకు భూములు**

మనుషులకు ఆధార్ ఎలాగో, భూములకు భూదార్ అలా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయంలో ధరణి పేరతో పేదల భూములు దోచుకున్నారని, కొత్త చట్టం అమల్లోకి వచ్చాక ఆ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు. వాటిని భూములు లేని నిరుపేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**భూ భారతి బిల్లుపై మాట్లాడటానికి సమయం కావాలన్న హరీష్ రావు, ఓవైసీ**

ఇదిలా ఉంటే సభలో తెలంగాణ భూ భారతి బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బిల్లుపై మాట్లాడటానికి తమకు సమయం కావాలని...భూభారతి బిల్లు మా చేతికి రాకముందే చర్చ అంటే ఎలా అని మాజీ మంత్రి హరీష్ రావు, శాసన సభ్యులు అక్బరుద్దీన్ ప్రశ్నించారు.

# రూ.224 కోట్ల సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరు చేయండి.. గడ్కరీకి బండి సంజయ్ వినతి

తొలిప్రభ హైదరాబాద్ : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామాలకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.224 కోట్ల మేరకు సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోజు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, వంతెనల అభివృద్ధికి సంబంధించి పలు అంశంపై గడ్కరీ దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా సింగిల్ లేన్ నుండి డబుల్ లేన్ రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన ప్రతిపాదనను ఆయన ముందుంచారు. ప్రధానంగా కేశవపట్నం నుండి పాపయ్యపల్లె మీదుగా సైదాపూర్ వరకు 15 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని, కొడిమ్యాల నుండి గోవిందారం మీదుగా తాండ్రియాల వరకు 30 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించాలని కోరారు. అట్లాగే చొప్పదండి మండలం అర్నకొండ నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల చౌరస్తా వరకు 45 కి.మీల మేరకు, ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ నుండి సింగారం మీదుగా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లె వరకు 15 కి.మీల మేరకు సింగిల్ లేన్ రోడ్డును డబుల్ లేన్ గా



విస్తరించాలని విజ్ఞప్తి చేశారు.దీంతోపాటు కరీంనగర్ జిల్లాలోని గుండ్లపల్లి పోతూరు రోడ్ (కి.మీ 18/0- 2), బావూపేట ఖాజీపూర్ ( కి.మీ2/0-2) వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం సహా మొత్తం 90 కి.మీల మేరకు రోడ్డు విస్తరణ పనులకు గాను రూ.224 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి బండి సంజయ్ విజప్తి చేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని బండి సంజయ్ కు హామీ ఇచ్చారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపైనా గడ్కరీ ఆరా తీశారు.

# కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

తొలిప్రభ హైదరాబాద్ : కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలను హైడ్రా కూల్చదని ప్రకటించారు.అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జూలై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే వాటిని హైడ్రా కూల్చదన్నారు. అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం ఎప్పుడు కట్టినా ఎఫ్టీఎల్‌లో ఉంటే కూల్చడం జరుగుతుందన్నారు. గతంలో అనుమతులు ఇచ్చి తరువాత వాటిని రద్దు చేస్తే.. ఆ కట్టడాలు అక్రమ కట్టడాలుగా పరిగణిస్తూ.. వాటిని హైడ్రా కూల్చివేస్తుందన్నారు. పేదలను ముందు పెట్టి వెనుక నుండి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్‌ని హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. హైడ్రా ఆవిర్భావం తర్వాత అనుమతి ఇచ్చినా ఎఫ్టీఎల్‌లో వుంటే కూల్చడం జరుగుతుందన్నారు.అనుమతులు ఇచ్చిన అధికారులను కూడా బాధ్యులను చేయటం జరుగుతుందన్నారు. ఎఫ్టీఎల్ పరిధిలో అనుమతి లేకుండా ఉన్న కన్వెన్షన్ సెంటర్ లాంటి కట్టడాలు హైడ్రా కూల్చి వేస్తుందన్నారు. హైదరాబాద్‌లో చెరువుల ఎఫ్టీఎల్ మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే హైడ్రా మొదలు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నాం.. త్వరలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు, ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కూల్చివేతలు చేసిన తరువాత, ఆ ప్రాంతం ప్రజావసరాల



కోసం వినియోగంలోకి వచ్చేలా హైడ్రా ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. హైదరాబాద్‌లో 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టామన్నారు. ఆ చెరువుల పునరుద్దరణకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామన్నారు. ప్రభుత్వ అనుమతులు ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతామన్నారు.చెరువులు, పార్కులతో పాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఇలాంటి సంస్థ దేశంలోనే మొట్ట మొదటిదని వెల్లడించారు. గత 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోందన్నారు. ఏమన్నా లోటు పాట్లు ఉంటే వాటిని సవరించుకొని మరింత దృఢంగా నిబద్ధతతో పని చేస్తోందన్నారు.దీర్ఘకాలిక ప్రయోజనాలను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు.

# శ్రీతేజ్‌ను చూసేందుకు అల్లు అర్జున్ ఎందుకు రాలేదంటే.

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను చూడడానికి సినీ నటుడు అల్లు అర్జున్ ఎందుకు రాలేదో ఆయన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ఈరోజు ఆయన కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్‌ను చూసి వచ్చారు. అనంతరం అక్కడ ఉన్న అతని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత అల్లు అరవింద్ తన కొడుకు ఎందుకు రాలేదో వెల్లడించారు.శ్రీతేజ్‌ను పరామర్శించడానికి అల్లు అర్జున్ ఎందుకు ఆసుపత్రికి వెళ్లలేదని చాలామంది అభిమానులు, బంధువులు, మిత్రులు అడుగుతున్నారని, కానీ దానికి కారణం ఉందన్నారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజునే అల్లు అర్జున్ ఆసుపత్రికి రావాలని భావించారని, కానీ ఘటన జరిగిన మరుసటి రోజే రావడం ఎందుకని వైద్యులు చెప్పారని, వారి సూచనల కరెక్టే అనిపించి అప్పుడు ఆగిపోయినట్లు చెప్పారు.అంతలోనే కేసు నమోదయిందన్నారు. కేసు నమోదు కావడంతో అల్లు అర్జున్ అస్సలు ఆసుపత్రికి వెళ్లవద్దని లీగల్ టీం సూచించిందన్నారు. అలాగే శ్రీతేజ్ కుటుంబ సభ్యులను కలవడానికి కూడా వెళ్లవద్దని చెప్పిందన్నారు. ఆ తర్వాత కూడా తాము రావడానికి అనేక నిబంధనలు అడ్డు వచ్చాయన్నారు.

**ప్రభుత్వ అనుమతితో వచ్చాను**

కిమ్స్ ఆసుపత్రికి రావడానికి చివరకు తాను కూడా ప్రభుత్వాన్ని అనుమతి అడిగానని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని కనీసం తాను అయినా వెళ్లి పలకరిస్తానని ప్రభుత్వాన్ని కోరి... అనుమతిస్తే వచ్చానన్నారు. శ్రీతేజ్‌ను నేను చూడలేకపోతున్నానని (నిబంధనల కారణంగా) కనీసం మీరైనా వెళ్లి చూసి రమ్మని తనకు చెప్పారని, దీంతో తాను ప్రభుత్వం అనుమతితో వచ్చానన్నారు. తనకు అనుమతి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, పోలీసు శాఖకు, కిమ్స్ ఆసుపత్రి సీఈవో, మెడికల్ డైరెక్టర్, ఆసుపత్రి సిబ్బందికి అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**శ్రీతేజ్ కోలుకోవడానికి సమయం పడుతుందని డాక్టర్లు చెప్పారు**

కిమ్స్ ఆసుపత్రి ఐసీయూలో ఉన్న శ్రీతేజ్‌ను చూసి వచ్చానని,అతను రోజురోజుకు రికవరీ అవుతున్నాడన్నారు.శ్రీతేజ్ గురించి తాను డాక్టర్లతో మాట్లాడానన్నారు. 14 రోజులుగా ఆసుపత్రిలో ఉంటున్నాడని, అయితే గత 10 రోజులుగా రికవరీ కనిపిస్తోందన్నారు. అయితే శ్రీతేజ్ పూర్తిగా కోలుకోవడానికి కాస్త సమయం పడుతుందని డాక్టర్లు చెప్పారన్నారు. శ్రీతేజ్ కోలుకోవడానికి తాము ఏం చేయడానికైనా సిద్ధమే అన్నారు. శ్రీతేజ్ ఆరోగ్యంపై ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడం అభినందనీయమన్నారు.

# విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి 14 వేల కోట్లు బ్యాంకులకు జమ

బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు.మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు.మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# నేడు ఏపీ కేబినెట్ భేటీ.. వాటిపైనే ఫోకస్..

ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.. ముఖ్యంగా 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపిన 24,276 కోట్ల రూపాయల విడుదలకు ఆమోదం తెలపనుంది కేబినెట్.. ఇక, పీడీఎస్ రైస్ విదేశాలకు తరలిపోకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా కేబినెట్ లో చర్చ సాగనుంది.. మరోవైపు.. సోషల్ మీడియా దాడులపై పెట్టిన కేసులు, వాటి పురోగతిపై కూడా చర్చించనున్నారు.. ఇక, రాష్ట్రంలో వివిధ సంస్థల పెట్టుబడుల అంశంపై చర్చించనున్నట్టుగా తెలుస్తోంది.కాగా, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణంపై ఫోకస్ పెట్టింది.. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించేందుకు సిద్ధమైంది.. ఇప్పటికే సీఆర్డీఏ పలు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.. మూడేళ్లలోనే రాజధాని అమరావతిలో నిర్మాణాలను పూర్తి చేస్తామని ఇప్పటికే ప్రకటించారు మంత్రి నారాయణ.. ఈ నేపథ్యంలో జరగనున్న కేబినెట్ సమావేశంలో సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపిన పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుందట.. మరోవైపు.. కాకినాడ పోర్ట్‌లో పీడీఎస్ రైస్ పట్టుబడిన వ్యవహారం సంచలనం సృష్టించింది.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రంగంలోకి దిగడం కూడా చర్చగా మారింది.. ఈ తరుణంలో పీడీఎస్ రైస్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది కూడా ఆసక్తికరంగా మారింది..

## 10ఏళ్లలో చేయకుండా..10 నెలల్లో ఎట్లా చేయాలి

ఎమ్మెల్యే వివేకానందకు నిబంధనలపై అవగాహన ఉందని, ప్రభుత్వంపై ఆరోపణలు చేసే ముందు ఆలోచించాలన్నారు. సభలో ఆరోపణలకు ముందు స్పీకర్‌కు సమాచారం ఇవ్వాలని..వివేకానంద చేసిన ఆరోపణలు ఉపసంహరించుకోవాలని చెప్పారు.ఆధారాలు,నోటీసు లేకుండా ఆరోపణలు చేయకూడదన్నారు. బిఆర్ఎస్ గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని.. దానిని తమ ప్రభుత్వం గాడిలో పెడుతూ అభివృద్ధి చేస్తున్నానమని మంత్రి చెప్పారు. అధికారం పోగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేషాలు మారుస్తున్నారుని.. రోజుకో వేషంలో సభకు వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు.

## ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం.

ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని.. బీఆర్ఎస్ పక్షాన వారికోసం పోరాడతామని స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని ఇప్పటికే బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది. కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

## అంబేడ్కర్‌ను సంపూర్ణంగా గౌరవిస్తోంది మేమే.. ప్రతిపక్షాల విమర్శలపై మోదీ కౌంటర్

గత దశాబ్దకా లంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం.ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం,స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ ఉపయోగపడ్డాయి.గరిష్ఠ వాణిజ్య లోటు.. మోదీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు అంబేడ్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వమే కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భూ సమస్యను మా ప్రభుత్వమే పరిష్కరించింది. నేను అక్కడ ప్రార్థనకు వెళ్లాను. అంబేడ్కర్ తన చివరి ఏడాదిలో గడిపిన దిల్లీలోని 26 అలీపూర్ రోడ్డును మేము అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వారు సైతం ఉలిక్కిపడటంతో పాటు ఆశ్చర్యపోయారు. అందుకే ఇప్పుడు వారు నాటకాలాడుతున్నారు. కానీ, ప్రజలకు నిజం తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో షా మాట్లాడిన వీడియోను ఆయన పంచుకున్నారు.రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేడ్కర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. షా దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో అంబేడ్కర్ ఫొటో పట్టుకొని నిరసన తెలిపారు. ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

## 'అంబేడ్కర్‌ను అవమానిస్తే దేశం సహించదు'

"భారత రాజ్యాంగ నిర్మాత, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేడ్కర్.ఆయనను, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవమానించడాన్ని దేశం సహించదు" అని రాహుల్ గాంధీ ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందిస్తూ.."అంబేడ్కర్ పేరు ప్రస్తావించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తారు. కోట్లాది మంది దళితులు, అణగారిన వర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు ప్రతీక" అని అన్నారు.**ఆ వ్యాఖ్యలు దారుణం – దీదీ**

అంబేడ్కర్ మార్గదర్శకత్వం, స్ఫూర్తిబాటలో నడిచే లక్షలాది మందికి అమిత్ షా వ్యాఖ్యలు అవమానకరమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో భాజపా ముసుగు వీడిపోయిందన్న దీదీ.. ప్రజాస్వామ్య దేవాలయంలోనే అంబేడ్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.ద్వేషంతో నిండిపోయిన పార్టీ నుంచి ఇంకేమి ఆశించగలమంటూ భాజపాపై తీవ్రంగా మండిపడ్డారు. ఇదే అంశంపై శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే స్పందిస్తూ.. భాజపా మిత్రపక్షాలు అమిత్ షా వ్యాఖ్యలతో ఏకీభవిస్తాయా? అని ప్రశ్నించారు. అంబేడ్కర్ పేరును భాజపా, కాంగ్రెస్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయని, ఆయన సేవలను గౌరవించడంలో విఫలమవుతూనే ఉన్నాయని బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శలు గుప్పించారు.**అట్టుడికిన సభ..**అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేస్తూ విపక్షాల నిరసనలతో రాజ్యసభ అట్టుడికింది. ఈ క్రమంలో సభ గురువారానికి వాయిదా పడింది. మరోవైపు కేంద్ర మంత్రి అమిత్ షాపై టీఎంసీ రాజ్యసభ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.